## ఉద్యమకారుల అక్రమ అరెస్టు అప్రజాస్వామికం



**మంథని, మే 15 ( వుదయం ప్రతినిధి )**

తెలంగాణ ఉద్యమకారుల అక్రమ అరెస్టు అప్రజాస్వామికమని రాష్ట్ర నాయకులు మంథని విజయకుమార్ అని అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో తెలంగాణ ఉద్యమకారులు అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ను అరెస్టు చేయడం సమంజసం కాదని వాపోయారు. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పిన వారు అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. కొత్త సంఘాల ముట్టడి పిలుపుకు అసలైన ఉద్యమకారులను అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. చీమ శ్రీనివాస్ స్థాపించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కు మిగతా ఉద్యమ సంఘాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు వేల్పుల గట్టయ్య, జిల్లా నాయకులు గుర్రం దేవేందర్ గౌడ్, కుంట బద్రి, డివిజన్ నాయకులు గోగుల రాజిరెడ్డి, మండల నాయకులు జాడి జంపన్న, బండారి సుధాకర్, బుచ్చన్న, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు

## పురపాలక ప్రజల ఆరోగ్యమే మాకు శ్రేయస్కరం

### ఓపెన్ జిమ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్



**మంథని, మే 15:(వుదయం ప్రతినిధి )**

మంథని పురపాలక ప్రజల ఆరోగ్యమే మాకు శ్రేయస్కరమని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని జూనియర్ కళాశాల మైదానంలో ఓపెన్ జిమ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని నూతన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు. దైనందిన జీవితంలో రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటామని ఆయన సూచించారు. త్వరలోనే మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరుగుతుందని. పురపాలక ప్రజలు ఓపెన్ జిమ్ అందుబాటులోకి వచ్చిన తర్వాత సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మంథని మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, తగరం రాజు, గంధం ఆంజనేయులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కొమురవెల్లి విజయ్ కుమార్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామ్మూర్తి, కనుకుంట్ల స్వామి, సిలివేరి రవీందర్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రావికంటి శ్రీనివాస్, వేల్పుల పోచం, తదితరులు పాల్గొన్నారు .

# సీనియర్ సిటిజన్లను గౌరవించడం సమాజ భాధ్యత

## హరి అశోక్ కుమార్ అధ్యక్షులు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్

**కోరుట్ల, మే 15 ( వుదయం ప్రతినిధి ) :**

భారత దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతోంది ఐక్యరాజ్య సమితి లెక్కల ప్రకారం 2021 నాటికీ ప్రపంచంలో వృద్ధుల జనాభా 76 కోట్లకు చేరింది. 2080 నాటికి 60ఏళ్ళు అంతకు పై బడిన వారి సంఖ్య 18ఏళ్ల లోపు పిల్లలను మించి పోయి 220 కోట్లకు చేరుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి భారత దేశంలో ప్రస్తుతం 15 కోట్లుగా ఉన్న వృద్ధుల జనాభా 2050 నాటికి 34 కోట్లకు చేరనుంది. ఓపిక ఉన్నన్నాళ్ళు సమాజ ప్రగతిలో తమ వంతు పాత్ర పోషించి ముదిమి దశకు చేరిన వారిని కంటికి రెప్పలా కాచుకోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యం అలాగే సమాజానికి జీవితాంతం సేవలు చేసిన వృద్ధులను గుర్తిస్తూ విలువ ఇవ్వడం వారి దిన చర్యలు వైద్య నిర్ణయాలు నివాస పరిస్థితులపై నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా కుటుంబ సభ్యులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు వృద్ధుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలి

**విదేశాల్లో విధాన చర్యలు...**

వృద్ధుల గౌరవాన్ని పరిరక్షించడానికి నార్వే లో 2011 లో అమల్లోకి వచ్చిన "డిగ్నిటీ గ్యారంటీ "వృద్ధులకు గౌరవ ప్రదమైన వ్యక్తిగత సంరక్షణను నిర్దారిస్తుంది. ఫిన్లాండులో 2013 లో అమల్లోకి వచ్చిన చట్టం వృద్ధులు సురక్షితంగా అర్థవంతంగా జీవించేందుకు దోహదపడుతున్నది డెన్మార్క్ ప్రభుత్వం వృద్ధుల జీవన నాణ్యత స్వాతంత్ర్యము పోషణ గౌరవ ప్రదమైన మరణం పై దృష్టి పెడుతున్నది స్వీడెన్ లో సామాజిక సేవల చట్టంలో చేసిన మార్పులు వృద్ధుల సంక్షేమం భాగస్వామ్యం గోప్యత గౌరవం ప్రధాన భాద్యతలుగా కొనసాగుతున్నాయి ఆస్ట్రేలియాలో ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్స్ హెల్త్ కేర్ హోమ్స్ సౌకర్యం ఉంది. ఫుడ్ ఐటమ్స్ లో వృద్ధులకు 30 శాతం మినహాయింపు సౌకర్యం అన్ని మాల్స్ లో ఉంది ఓల్డ్ ఏజ్ పెన్షన్ 1000 డాలర్లు ఇచ్చే సౌకర్యం ఉంది చైనా లో "ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ అండ్ ఇంట్రెస్ట్ ఆఫ్ ఎల్డర్ పీపుల్" అనే చట్టం ఉంది ఈ చట్టంలో తల్లిదండ్రులకు ఆహారం నివాసం వైద్యం వంటి అవసరాలను పిల్లలు అందించాల్సిన భాద్యతలను తగు చర్యలను స్పష్టంగా పేర్కొన్నారు. బిడ్డల నిరాధరణ వేధింపులతో మరేందరో నరకం అనుభవిస్తున్నారు కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు మరి కొందరు మిస్సింగ్ అవుతున్నారు ఈ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వయోదికులను గౌరవించడం సమాజం భాద్యత అంటూ ఆ అసోసియేషన్ కార్యవర్గాల ప్రతినిధులు వయోవృద్ధుల సంక్షేమ చట్టం పై అవగాహన సదస్సు లు నిర్వహిస్తూ వయోధికుల్లో చైతన్యం కల్గిస్తున్నారు తల్లిదండ్రులు వయోదికుల పోషణ సంక్షేమ చట్టం2007లోని ముఖ్యంశాలను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకోచ్చిన చట్టం ముఖ్య అంశాలను సూచించే బోర్డులు ఫ్లెక్సీ లను రాష్ట్రం లోని గ్రామ పంచాయతీల్లో మండల కార్యాలయాల్లో పోలీస్ స్టేషన్ల వద్ద జిల్లా కార్యాలయల వద్ద ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టింది తద్వార వయోదికులకు యువతకు ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ యంత్రాంగానికి ఆ చట్టం పట్ల అవగాహన కలిగి వయోదికుల నిరాధారణ వేధింపులు తగ్గి పోగలవని మా అసోసియేషన్ విశ్వసిస్తోంది పౌరసమాజం ప్రభుత్వ యంత్రాంగం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కోరుకుంటోంది అయితే కేరళ రాష్ట్రంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక చట్టభద్ధమైన వయోధుకుల రాష్ట్ర కమిషన్ ను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉంది ఆ కమిషన్ లో రాజకీయాలకు అతీతంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అసోసియేషన్స్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న రాష్ట్ర స్థాయి రిటైర్డ్ ఉన్నత అధికారి అయిన పి నర్సింహా రావును రాష్ట్ర కమిషన్ చైర్మన్ గా నియమిస్తే వృద్ధులకు ఎలాంటి పక్షపాతం లేకుండా న్యాయం జరుగుతుంది ఆర్టీసీ బస్సుల్లో 50శాతం రాయితీ ఇవ్వాలి అన్ని



ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలి కోవిడ్ ముందు వరకు వున్న రైలు ప్రయాణాల్లో ఉన్న రాయితీని పునరుద్దరించాలి సంరక్షణ చట్టం మేరకు పోలీస్ అధికారులు నిరాధరణ వేధింపులకు హింసలకు గురవుతున్న వృద్ధులకు సత్వర న్యాయం చేయాలి వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలు చేసుకున్నా విచారించి భాద్యులు అయిన వారిపై చర్యలు తీసుకోవాలి ఏదేశానికయినా వృద్ధులంటే అనుభవ సంపన్నులు తల్లిదండ్రులను చూసుకోవడం మనపై ఎవరో మోపిన భాధ్యత కాదు అది మన అస్తిత్వానికి మూలం ఇప్పటికయినా మన మన విలువలను గుర్తు చేసుకొని తల్లిదండ్రులను గౌరవిస్తూ వారికి అవసరమైన పోషణ భద్రత అందించాలి దేశ రాష్ట్ర అభివృద్ధిలో వయోదికుల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు వారికి మౌళిక సదుపాయల కల్పన రక్షణ తదితరాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమివ్వాలి

## టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పతకాల పంట

### జాతీయ స్థాయిలో

### కరీంనగర్ పోలీస్ కీర్తిని చాటిన హుజురాబాద్ ఏసీపీ మాధవి



**కరీంనగర్, మే 15 (వుదయం ప్రతినిధి):**

ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన "అఖిల భారత పోలీస్ క్రీడా పోటీల లో కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి అద్భుత ప్రదర్శనతో రాణించి ఘన విజయం సాధించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన గట్టి పోటీని తట్టుకొని, టేబుల్ టెన్నిస్ మరియు బ్యాడ్మింటన్ విభాగాల్లో ఆమె ఏకంగా నాలుగు పతకాలను కైవసం చేసుకుని రాష్ట్ర పోలీస్ శాఖకు, కరీంనగర్ కమిషనరేట్‌కు తీరని కీర్తిని తెచ్చిపెట్టారు. టేబుల్ టెన్నిస్ విభాగంలో రజత పతకం, మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో గట్టి పోటీనిచ్చి కాంస్య పతకం, కైవసం చేసుకుంది. జాతీయ స్థాయిలో ఒకే క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ వంటి భిన్నమైన విభాగాల్లో నాలుగు పతకాలు సాధించి, సరికొత్త రికార్డు సృష్టించిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి ని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మరియు సహచర అధికారులు ఘనంగా అభినందించారు. విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉంటూనే, క్రీడల పట్ల మక్కువతో కఠోర శ్రమకోర్చి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని అని అభినందించారు.

## ధర్మపురి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

### అభినందించిన చైర్‌పర్సన్ నాగలక్ష్మి



**ధర్మపురి,మే15(వుదయం ప్రతినిధి ):**

ధర్మపురి పురపాలక సంఘ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగి సింది.మున్సిపల్ కార్యాలయం లో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ వేముల.నాగలక్ష్మి అధ్య క్షతన కోఆప్షన్ సభ్యుల ఎన్నికకై మూడవ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాలుగు కోఆప్షన్ స్థానాలకు స భ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.స్పెషల్ నాలెడ్జ్ కోటా ఆశెట్టి మమత,గరిగే అరుణ,మొహ్మద్ నఫీజ్ సుల్తానా,షౌకత్ పాషా ఎన్నికయ్యారు.ఏకగ్రీవంగా ఎన్ని కైన నూతన కోఆప్షన్ సభ్యులకు మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి,కమిషనర్ ఎం. శ్రీనివాస్ రావు, వైస్ చైర్ పర్సన్ ఇందారపు రామన్నలు శాలువాలు కప్పి శు భాకాంక్షలు తెలియజేశారు. పట్ట ణ అభివృద్ధికి నూతన సభ్యులు తమ వంతు సహకారాన్ని అందిం చాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,టౌన్ ప్లా నింగ్ ఆఫీసర్ కె.శ్రీనివాస్, మేనే జర్ గంగాధర్,సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రియ సాగుతో ఆదాయం పెంచుకోవాలి: వ్యవసాయ శాస్త్రవేత్తలు

**హాజీపూర్, మే 15 (వుదయం ప్రతినిధి):**

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా హాజీపూర్ మండలం గడ్‌పూర్ గ్రామంలో రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన డా. జె. సాయి ప్రసాద్, డా. పి. శివకుమార్, మంచిర్యాల డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు అధిక రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల మానవ ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయ



ఆదాయంపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. వరి, మొక్కజొన్న అవశేషాలను కంపోస్టుగా మార్చుకోవడం, పచ్చి ఎరువుల పంటలను ప్రోత్సహించడం, పంటల మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా నేల సారాన్ని పెంచుకుని ఆదాయం మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్ల పంటలు, ఆయిల్ పామ్ ఆధారిత అంతర పంటల సాగు ప్రాముఖ్యతను వివరించారు. వరి సాగులో నీటి సంరక్షణ కోసం ప్రత్యామ్నాయ తడుపుఎండబెట్టే విధానం, ఫార్మ్ పాండ్ల వినియోగం వంటి సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులపై రైతులకు సూచనలు ఇచ్చారు.సహజ సేంద్రియ ఎరువులతో సమగ్ర వ్యవసాయ విధానం అనుసరించడం ద్వారా స్థిరమైన వ్యవసాయాభివృద్ధి, జీవనోపాధి భద్రత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ జాల లింగన్న, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు: కలెక్టర్ సత్యప్రసాద్

**ధర్మపురి, మే15 (వుదయం ప్రతినిధి):**

వరి ధాన్యం కొనుగోళ్లు,నిల్వలు,మిల్లింగ్ ప్రక్రియను మరింత వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన ధర్మపురిమండలం జైన,రాజా రాం గ్రామాల్లోని ధాన్యం కొను గోలు కేంద్రాలను,దుబ్బలగూడెంలోని మొక్క జొన్న గోదామును,దమ్మన్నపేటలోని పరమేశ్వర, ధనలక్ష్మి రైస్ మిల్లులను ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లను సిద్ధంగా ఉం చుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీ పూర్తి చేసి,రైతుల ఖాతాల్లో డబ్బు లు జమ అయ్యేలా చూడాలన్నారు. రైస్ మిల్లుల వద్ద హమాలీలను అందుబాటులో ఉంచుకుని, లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లను ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులకు ఇబ్బందులు ఎదురై తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆర్డీవో మధుసూదన్, సివిల్ సప్లైస్ డీఎం జితేంద్ర ప్రసాద్, స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**హాజీపూర్, మే 15 (వుదయం ప్రతినిధి):**

హాజీపూర్ మండలంలోని గుడిపేట, సబ్బపల్లి, టికన్నపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.మొక్కజొన్నను కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచి 20 నుంచి 25 రోజులు గడిచినా ఆన్‌లైన్ నమోదు, తూకం ప్రక్రియ పూర్తి చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతుల పేర్లను మాత్రమే నమోదు చేసి మిగిలిన వారిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గన్నీ సంచులు, కాంటా సౌకర్యాల కొరతతో కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయని తెలిపారు.రైతుల సమస్యలపై




దివాకర్ రావు జిల్లా సహకార అధికారి సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ చంద్రయ్యలతో ఫోన్‌లో మాట్లాడి మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేసి వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తేమ శాతం పేరుతో రైతులకు అన్యాయం చేయకుండా ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి, వరి ధాన్యం కొనుగోళ్లను కూడా వేగవంతం చేసి రైతులకు వెంటనే చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించిన దివాకర్ రావు, అధికారులు తక్షణమే స్పందించి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అవసరమైతే రైతుల తరపున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

**హాజీపూర్, మే 15 (వుదయం ప్రతినిధి):**

హాజీపూర్ మండలంలోని సబ్బేపల్లి, టీకన్నపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కేంద్రాల నిర్వాహకులతో కొనుగోలు ప్రక్రియపై వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ శాతం పేరుతో అధిక కోతలు విధిస్తున్నారని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసిపోదన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన నూతన మండల అధ్యక్షులు

**కరీంనగర్ మే 15 (వుదయం ప్రతినిధి):**

నూతనంగా నియామకమైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు పుష్ప గుచ్ఛం అందించి నియామకాలపై కృతజ్ఞతలుతెలిపారు.అనంతరం పార్టీ మండల అధ్యక్షులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సునీల్, బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డితోపాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ మాజీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు



ఇటీవల తాళ్లపల్లి సంపత్ గౌడ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అలువాల కోటి, ఎం.ఓదెలు గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం,వి.శ్రీనివాస్ గౌడ్,కోంద్ర సురేష్, బైర సంతోష్, శానగొండ శ్రావణ్ కుమార్,మధుసూదన్ రెడ్డి,డాక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు రాజకీయ అవకాశం కల్పించిన పార్టీనే ఆదరిస్తాం

- అణిచివేయాలని చూస్తే అంతుచూస్తాం
- మాదిగల చైతన్యం కోసమే మాదిగ శక్తి సంస్థను స్థాపించాం
- మాదిగల ఓటు మాదిగలకే అనే నినాదంతో ముందుకెళ్తాం
- మాదిగ మహాశక్తి కోర్‌కమిటి సభ్యుడు అసంపల్లి శ్రీనివాస్

**మంథని, మే 15: ( వుదయం ప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్రంలో 70లక్షల మంది మాదిగలు ఉన్నా రాజకీయంగా అణగదొక్కుతున్నారని, రాజకీయ అవకాశం కల్పించిన పార్టీనే ఆదరిస్తామని మాదిగ మహాశక్తి కోర్ కమిటి మెంబర్ అసంపెల్లి రమేష్ అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుదూ ఒక్కో నియోజకవర్గంలో సుమారు 50వేల మంది ఓటర్లుగా మాదిగలు ఉన్నా రాజకీయ అవకాశాలు కల్పించడం లేదని ఆయన వాపోయారు. ఎంపీటీసీ సర్పంచ్‌లుగా టికెట్ ఇవ్వడం లేదని, జెడ్పీటీసీలుగా ఏ పార్టీ గుర్తించడం లేదన్నారు. ఇక ఎంపీ, ఎమ్మెల్యేల పరిస్తితి చూస్తే దేశ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు కూడా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో తీరని అన్యాయం మాదిగలకు జరుగుతోందన్నారు.రాష్ట్రంలో మూడు ఎంపీ స్థానాలు ఉంటే మూడింటిలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే స్థానాల్లో కూడా తీరని అన్యాయం చేసిండ్లని ఎమ్మెల్సీ స్తానం ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. 70లక్షల మంది మాదిగల రిప్రెంజటేషన్ పార్లమెంట్‌లో అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇంతటి జనాబా కల్గిన మాదిగల ఓట్లతోనే కదా గెలిచిందని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలో మాదిగలను చైతన్యం చేయడానికి మాదిగల ఓటు మాదిగలకే అనే నినాదం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఏ పార్టీ మదిగలను గుర్తిస్తదో పార్టీలకు అతీతంగా ఉండి పార్టీకి మద్దతు ఇస్తామని, ఏ పార్టీ మాదిగలకు టికెట్ ఇస్తదో అ పార్టీకి ఓటు వేసి మా అభ్యర్తిని గెలిపించుకుంటమని తెలిపారు. మాదిగలను గుర్తించి గౌరవప్రదమైన పదవిలో పెడుతదో ఆపార్టీ పక్షాన నిలబడటానికి రెడీగా ఉన్నట్లు ఆయన చెప్పారు. మాదిగలను ఏ పార్టీ అణగదొక్కాలని చూస్తుందో ఆ పార్టీ అంతు చూస్తమని ఆయన




స్పష్టం చేశారు. ఇందుకోసం మాదిగ మహాశక్తి అనే సంస్థను మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మాదిగల ఓటు మాదిగలకే అనే నినాదంతో ఓట్లు మావి అయితే సీట్లు ఎట్లా మీవి అయితయని అని ప్రశ్నిస్తూ 15నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు మాదిగలను సమీకరిస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలో మాదిగల మహాశక్తి ఆత్మీయ సమ్మెళనం పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్‌లో ఈ నెల 17న ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశానికి మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రామగుండం మున్సిపల్ చైర్మన్ మహంకాళి స్వామితో పాటు తదితరులు హజరవుతున్నట్లు చెప్పారు. పార్లమెంట్ స్తాయిలో ఉన్న పెద్దపల్లి, ధర్మపురి, మంథని, చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, పరిధిలోని మాదిగలను ఏకం చేసి సముచిత న్యాయం జరిగేలా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంథని పరిధిలోని మాదగలు ఈ ఆత్మీయ సమావేశాని పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు అసం తిరుపతి, బత్తుల శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

- రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- ధాన్యం కొనుగోలు, రవాణా వేగవంతం చేయాలి

**ధర్మపురి మే 15(వుదయం ప్రతినిధి):**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, రవాణా,మిల్లులలో లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధి కారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో సివిల్ సప్లై అధికారులు,ధర్మపురి నియో జకవర్గ స్థాయి అధికారులు,రైస్ మిల్లర్లతో ఆయన సమీక్షా సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు విక్రయించిన ధాన్యాన్ని సకాలం లో మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద లారీలు ఎక్కువసేపు నిలిచి పోకుండా తక్షణమే క్లియర్ చేయాలని



సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా మౌలి క సదుపాయాలు కల్పించాలన్నా రు.మిల్లర్లు సమన్వయంతో పని చేస్తూ అన్‌లోడింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించా లని స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ,పారదర్శకంగా వ్యవహరించాలని, ఎలాంటి నిర్ల క్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారులు, ధర్మపురి తహసీల్దార్లు,రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో గందరగోళం సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలి

## సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడితో తమకు ఎలాంటి సంబంధం లేదు: టీయూఎఫ్

**మంథని మే 15 ( వుదయం ప్రతినిధి )**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) పేరుతో కొందరు వ్యక్తులు గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్, కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు దాసరి రామస్వామిలు ప్రకటనలో పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాష్ట్ర అధ్యక్షుడు చీమా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శాంతియుతంగా ఉద్యమాలు నిర్వహిస్తోందని అందులో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించామని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నిర్మించాలని కోరారు. తాము శాంతియుతంగా పోరాటం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను, మహిళ నాయకురాలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరంకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ఫోరం పేరుతో కొన్ని సంఘాలు ఏర్పాటు చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ఫోరం పేరును దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ప్రకటనలో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్, కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు దాసరి రామస్వామి లు తెలిపారు. పాల్గొని మాట్లాడినట్లు తెలిపారు.

